

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

26 అక్టోబర్ 2025 పేజీలు : 08


## కోర్టు కానిస్టేబుల్ విధులపై
# ఎస్పీ సమీక్ష



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

జిల్లావ్యాప్తంగా ఉన్న కోర్టు కానిస్టేబుల్స్, డీఎస్పీ, పోలీసు అధికారులతో జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కోర్ట్ కానిస్టేబుల్‌ల విధులు, ముఖ్యమైన కేసుల్లో అభియోగ పత్రాలు దాఖలు, సీసీ నెంబర్లు, సమన్స్, వారెంట్లు అమలు, న్యాయస్థానాలకు హాజరవ్వడం, మరింత సమర్థవంతంగా కోర్టు విధులు

మిగతా 02లో




- వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- బోడిగాడితోట సమీప ప్రాంతాల నివాసాలను పరిశీలించిన టీడీపీ శ్రేణులు
- నీట మునిగిన నివాసాల వారిని పునరావాస కేంద్రాలకు తరలింపు
- భోజన ఏర్పాట్లతోపాటు సహాయక చర్యలు చేపట్టిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలంటూ అధికారులను, టీడీపీ శ్రేణులను ఆదేశించిన మంత్రి నారాయణ



## రానున్న మూడు రోజులు కీలకం
# జాగ్రత్తలు పాటించండి

నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే సోమశిల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రానున్న క్రమంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు శనివారం నెల్లూరులోని బోడిగాడితోట సమీపంలో ఉన్న నివాసాలను టీడీపీ శ్రేణులు పరిశీలించారు. ఆ ప్రాంతంలో పలు నివాసాల్లోకి పెన్నానది వరద నీరు వచ్చి ఉండడం గమనించి వారు మంత్రికి తెలిపారు. వెంటనే నివాసాల్లోకి నీరు వచ్చిన వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి టీడీపీ శ్రేణులు తరలించారు. పునరావాస కేంద్రంలో బస ఉంటున్న వారిని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ పరామర్శించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితులు ఉండేందుకు



-మిగతా 2లో

- వర్షంలో తడుస్తూనే పెన్నానది కరకట్టల పరిశీలన
- పొర్లు కట్టల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి
- పొర్లుకట్టలకు గండ్లు పడి ఊళ్లకు ఊళ్లే నీట మునిగిన గతం పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే..
- తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- మత్స్యకార సోదరులు వేట విరామం పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## పెన్నానది పొర్లు కట్టలు నిర్మాణాన్ని
# వేగవంతం చేయండి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందుబాటులో వుంటూ తీర ప్రాంత లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. సోమశిల జలాశయం నుంచి పెన్నానది లోనికి దాదాపు 1 లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్న సందర్భంగా ఆమె ఇందుకూరుపేట మండలం నిడిముసలి గ్రామం వద్ద పెన్నానది పొర్లుకట్ట పటిష్టతను పరిశీలించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా గ్రామస్థులతో కలిసి కాలినడకన పెన్నా పొర్లుకట్ట వద్దకు చేరుకున్నారు. 2021లో పొర్లు కట్టకు గండి పడి నిడుముసలి, కుడితి పాళెం, గంగపట్నం, రాముడుపాళెం,

-మిగతా 2లో

## వేణుగోపాలస్వామి
# ఆలయ పునర్నిర్మాణం

### వేమిరెడ్డి దంపతులను ఆహ్వానించిన ఆలయ ఈఓ



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునః నిర్మాణ కార్యక్రమం ఈనెల 29న జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే

-మిగతా 2లో

## సీఎం సహాయనిధి ద్వారా చంద్రబాబు

# పేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారు

- పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- 86 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 1.10 కోట్లు విలువైన చెక్కులు పంపిణీ
- కోవూరు నియోజకవర్గంలో 17 నెలలలో 473 మంది అనారోగ్య పీడితులకు 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం
- నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి రూ.1.10 కోట్లు అందించాం
- ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరం
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పేద ప్రజల బాధలు అర్థం చేసుకున్న మానవతావాది అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గం, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అనారోగ్య పీడితులకు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 18 విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 86 మందికి 1 కోటి 10 లక్షల విలువైన చెక్కులు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన మరో నలుగురికి 14 లక్షల 33 వేల చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 17 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 473 మంది అనారోగ్య పీడితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 5 కోట్ల 53 లక్షల ఆర్థిక సహాయం అందచేసినట్టు తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 44 మందికి 1 కోటి 10 లక్షల సిఎంఆర్ఎఫ్ అందించామన్నారు. ఆసుపత్రి బిల్లులు చూసి భయపడి ఇక తమకు దిక్కెవరిని కుములిపోతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు. అనారోగ్యం పాలై ఆర్థికంగా చితికిపోయిన లక్షలాది కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద దిక్కుగా ఆదుకుంటున్నారన్నారు. గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలతో బాధపడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించి, వారి ప్రాణాలను కాపాడుతున్న ముఖ్యమంత్రి కోవూరు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కూటమి ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వరంగా పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, మండల సమన్వయకర్తలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సుషుమ్న క్రియా యోగ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ వేమిరెడ్డి

### 4న వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరగనున్న కార్యక్రమం - ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** సుషుమ్న క్రియా యోగా ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక ప్రశాంతత చేకూరుతుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో సుషుమ్న క్రియా యోగా ధ్యానం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 4న సాయంత్రం 5 గంటలకు నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో పూజ గురువులు శ్రీశ్రీశ్రీ ఆత్మానంద మయి అమ్మచే సుషుమ్న క్రియా యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. స్పిరి చ్యువల్ నాడికి సంబంధించిన ఈ యోగ క్రియ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. క్రియా యోగ ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం లభిస్తుందని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మంది పాల్గొంటున్నారని జిల్లా వాసులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లా డుతూ.. ఈ కార్యక్రమానికి ఎంతో సహకరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమం ద్వారా క్రియా యోగా విశేషాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. నవంబర్ 4ని జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివప్రభాత్ రెడ్డి, నిర్వాహకులు శ్రుత కీర్తి, ప్రశాంతి, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కానిస్టేబుల్ విధులపై ఎస్పీ సమీక్ష

*(మొదటి పేజీ తరువాయి)*

నిర్వహించడానికి ఎస్పీ అవసరమైన మార్గనిర్దేశం చేశారు. జిల్లాలో న్యాయవ్యవస్థకు సహాయపడే పోలీస్ విభాగం యొక్క సమర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, క్రిమినల్ జస్టిస్ లో పోలీసు వ్యవస్థ ఒక భాగమేనని.. కన్విక్షన్ రేట్ పెంచాలని, తద్వారా పోలీసులపై ప్రజలలో నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా కోర్ట్ కానిస్టేబులు పోలీసు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మీవి మానవతా దృక్పథం, సున్నితం తో కూడిన క్లిష్టతరమైన విధులు. సమయపాలన, నిబద్ధత విధులు నిర్వహించాలని, ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు సమయానికి కోర్టులకు చేరేలా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. అంతే కాకుండా జిల్లాలోని ముఖ్యమైన కేసుల్లో అభియోగ పత్రాలు సమయానికి దాఖలు చేయడం అత్యంత ముఖ్యమని, సిసి నెంబర్లు తీసుకోవడం పైన కూడా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. కోర్టు సమన్స్, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమల విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, కోర్టు ఆదేశాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని, సమన్స్, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, వాటి అమలుపై రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. ప్రతినెల సబ్ డివిజన్ స్థాయిలో సంబంధిత విచారణ పోలీసు, లీగల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని, ప్రతి కేసు పూర్తి వివరాలను సీసీటీఎన్ఎస్ లో తప్పక అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీలు, డిసిఆర్బి సిఐలు, పిసిఆర్ సీఐలు, కోర్టు లైజన్ ఎస్సైలు, కోర్టు కానిస్టేబుల్స్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు కీలకం.. జాగ్రత్తలు పాటించండి

*(మొదటి పేజీ తరువాయి)*

వసతులు ఏర్పాటు చేయడంతో పాటు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ టెలి కాన్ఫరెన్స్‌లో టీడీపీ శ్రేణులతో అధికారులతో మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజులు కీలకమని, భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా సోమశిల జలాశయం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేసుకుంటూ ప్రజలకి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలంటూ మంత్రి నారాయణ అటు అధికారులకు, ఇటు టీడీపీ శ్రేణులకు సూచించారు.

## వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం

*(మొదటి పేజీ తరువాయి)*

వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆలయ కార్యనిర్వహణాధికారి అర్చకులు ఆహ్వానం పలికారు. ఈ మేరకు శనివారం నగరంలోని వీపీఆర్ నివాసంలో ఇందుకు సంబంధించి కరపత్రాలను వేమిరెడ్డి దంపతులకు అందజేశారు. స్థానిక మూలాపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సుమారు 16.7 కోట్ల రూపాయలతో దేవస్థానం పునః నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి స్వహస్తములతో శ్రీకారం చుడుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## పెన్నానది పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయండి



*(మొదటి పేజీ తరువాయి)*

ముదివర్తి పాళెం గ్రామాలు జల దిగ్బంధనంలో చిక్కుకొని ప్రజలు అష్ట కష్టాలు పడ్డ సంఘటనలను స్థానికులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గత అనుభవాలను దృష్టలో పెట్టుకొని పెన్నా కరకట్టల తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసేలా జిల్లా అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రానున్న భారీ వర్షాలు, ఎగువనున్న సోమశిల నుంచి పెన్నానదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరమత్తులే కదా అని నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదన్నారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వుండి వీలైనంతవరకు ఆస్థి, ప్రాణ నష్టాలు తగ్గించే ప్రయత్నం చేయాలని కోరారు. మత్స్యకార సోదరులు చేపల వేటకు తాత్కాలిక విరామం పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో ప్రజలను విపత్తు నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాను షెల్టర్ల వద్ద జనరేటర్, తాగునీరు తదితర ముందస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు వరద కోతకు గురయ్యే ప్రమాదముందని ట్రాక్టర్లు జేసీబీ లాంటి వాహనాలను అందుబాటులో ఉంచుకోవలసిందిగా అధికారులకు ఆదేశించారు. స్థాని క నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి సహాయక చర్యలలో పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ నాగేంద్రబాబు, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరు పేట టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్ యాదవ్, స్థానిక నాయకులు దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, మధురెడ్డి, నాగరాజు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ అలాగే మాలేపాటి భానుచందర్ నాయుడు అకాల మరణం చెందారు. ఈ మరణం వెనుక ఎన్నో విమర్శలు, రహస్యాలు దాగి ఉన్నట్లు కావలి పట్టణ ప్రజలే కాకుండా రాష్ట్రంలో అనేక చోట్ల ఈ విషయం చర్చిని అంశంగా మారింది. అంతేకాకుండా తెలుగుదేశంలో పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకుని నోట ఒకటే మాట 'అయ్యో' అయ్యయ్యో' ఎంతో ఘోరం జరిగింది. ఆ కుటుంబానికి అని ఆ కుటుంబంపై సానుభూతి చూపించడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో ఉన్న మంత్రులు రావడం వారి కుటుంబాన్ని పరామర్శించడం జరగడుతుంది. అదే క్రమంలో శనివారం నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ జిల్లాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు రావడం వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన విషయాలను చర్చించుకోవడంతో దగదర్తి పట్టణం మొత్తం తమ నాయకుడు కోల్పోడని ఎంతో వేద చెందడం ఆ నాయకులు చూసి.. తమలో ఉన్న ఆవేదన, బాధను వ్యక్తం చేశారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి అభిమానులు చిన్నపిల్లల సైతం అక్కడికి రావడం వచ్చిన నాయకుల్ని కలచి వేసింది 'ఔరా' ఇంతటి ప్రజా అభిమానం సంపాదించుకున్న వీరికిఇలా జరిగినందుకు తమ ఎంతో బాధ చెందుతున్నట్లు వారు తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కృష్ణపట్నం సర్కిల్ సిఐ రవి నాయక్ ప్రారంభించారు. ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ ఉన్నారు. నోవా బ్లడ్ బ్యాంక్ రక్తాన్ని సేకరించింది. పోలీస్ శాఖ అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని గురించి సర్కిల్ సీఐ మాట్లాడారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడుతున్న వారికి ఎంతో సాయం చేసిన వారు అవుతామని కృష్ణపట్నం సర్కిల్ సీఐ అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞ యాప్, పురమిత్ర యాప్‌పై అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ నందు శనివారం యప్మా మిషన్ డైరెక్టర్ తేజ భరత్ మరో జిల్లా స్థాయిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలారాణి ఆదేశాల మేరకు ఎప్మా సిబ్బందితో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మనమిత్ర, వాట్స్‌యాప్ సర్వీసెస్, ప్రజ్ఞ యాప్, పురమిత్ర యాప్‌పై క్షుణ్ణంగా అవగాహన కార్యక్రమాన్ని యాప్ మహిళలకు కావలి మున్సిపల్ ఛాంబర్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రతి మహిళ తెలుసుకొనే విధంగా మనమిత్ర వాట్సాప్ సేవలను ఈ యాప్ నందు పొందుపరిచే బడి ఉన్నవి సేవలే కాకుండా, అన్ని రంగాల సేవలను తెలుసుకునే విధంగా రూపొందించినయని కమిషనర్ తెలిపారు. ప్రజ్ఞ యాప్ ద్వారా మెప్మా మహిళలు డిజిటల్ లిటరసీ, మాడ్యూల్ ఫేవరెట్ కోర్సులు, స్కిల్ ఫోకస్ కోర్సులు, అభ్యాసకుల శిక్షణ పురోగతి పై వివరాలు, కోర్సుల్లో శిక్షణ పొంది ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చునని మహిళలకు వివరించారు. అనంతరం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఎల్వైప్పి ప్రమోషనల్ సెల్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఫణి కుమార్, ఐబి అంకయ్య, మెప్మా సిబ్బంది రిసోర్స్ పర్సన్, బిజీ లక్ష్మీ, హెల్త్ రిసోర్స్ పర్సన్, డిఆర్పి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం నాగులచవితి పర్వదిన వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని సంతానలక్ష్మీ, నగిరితోటలో ఉన్న నాగులపుట్టల వద్ద మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి పుట్టలో పాలు పోశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. మండలంలోని గండిపాళెం, వెంకట్రావుపల్లి, అప్పసముద్రం, కుర్రపల్లి బీసీ కాలనీ, శకునాలపల్లి, బోడబండ, కృష్ణంపల్లి, గండి పాళెం, వెంకట్రావుపల్లి, గుడినరవ, మసీదుపల్లి, బిజ్జంపల్లి తదితర గ్రామాల్లో సైతం పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## అలుగు కాలువలో పూడికతీత

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని హుస్సేన్ కుంటలో వరద నీరు చేరింది. కుంట అలుగు కాలువ చెత్తాచెదారం నిండి నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో పట్టణ వాసుల వినతి మేరకు శనివారం సర్పంచ్ సామ్రాజ్యం, ఉప సర్పంచ్ ముర్తుజాహుసైన్ డిప్యూటీ ఎంపీడీవోలు కరీమల్లాలు ఎక్స్కవేటర్ సహాయంతో కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి శుభ్రం చేసి నీరు సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లచెట్లు, వ్యర్థాలను తొలగించి శుభ్రత చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్క్రబ్ టాఫస్‌కి హెూమియో చక్కటి పరిష్కారం : హెూమియో వైద్యులు



**నెల్లూరు సిటీ మేజర్‌న్యూస్ :** చల్లబడిన వాతావరణంతో జ్వరాలతో ప్రజలు కలవరపడుతున్నవారు. జ్వరం తగ్గాక కూడా కొన్నిరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, ఈ మధ్య ఎక్కువగ కలవరపెడుతున్న త్వరగా విస్తరిస్తున్న వ్యాధి స్క్రబ్ టైఫస్ ఇది సాదారణ జ్వరంలానే మొదలై సీరియస్‌గా పరిణమిస్తున్న వేళ అందరు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. జ్వరాలను తగ్గించడమే కాకుండా, జ్వరం వలన కలిగే కాంప్లికేషన్స్ అన్నింటికి హెూమియో విదానంలో చక్కటి పరిష్కారం ఉందని ఇనమడుగు ప్రభుత్వ హెూమియోవైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలియజేశారు. ఆందోళన చెందక ధైర్యముగా హెూమియోను వాడాలని సూచించారు. మెదడువాపు, చికెన్ గన్యా, సార్స్, కోవిడ్ ఇలా ఏన్నోరకాల వ్యాధులో చక్కని పరిష్కారం చూపింది. హెూమియోపతి అందుకనె ప్రభుత్వం వారుకూడా గురించి క్యాంపుల ద్వార అవహన కల్పించడమె కాదు మందులనిచ్చి ఏంతో మందికి ఉపశమనం కలిగించారు. ఈ స్క్రబ్ టైఫస్ అనేది రికిటీసియల్ గ్రూపుకి చెందిన సుట్సుగముషి అనె బాక్టీరియా వల్ల వస్తుంది వ్యవసాయ కార్మికులు, కుక్కలతో సాన్నిహిత్యంగా మెలిగె వారిలో, పిల్లల్లో ఎక్కువగ వచ్చె అవకాశాలున్నాయి. ఈ వ్యాధి సోకినవారిలో మొదట జ్వరం, కండరాల నొప్పులు, తలనొప్పి, అజీర్ణం ఉంటాయి. తరువాత గ్రంధుల వాపు చర్మంపై దద్దుర్లు ఈ స్తితిలో సరైన చికత్సతో నయమౌతాయి. నిర్లక్ష్యం చేసిన, సరైన చికిత్స అందనపుడు క్రమంగా కిడ్నీలు, మెదడు దెబ్బతిని ఆర్గాన్ ఫైయులుర్ వచ్చి కోమాలోకి పొయి ప్రాణాలు కోల్పోయె ప్రమాదముంది. కనుక అందరికి అవగాహనా కార్యక్రమాల్ని చేపడుతున్నా మని సీజనల్‌గా వ్యాధులు రాకుండా ప్రివెంటివ్ మెడిసిన్స్‌ని పంచుతున్నామని, ప్రభుత్వం కూడా అన్ని మందులను సరఫరా చెస్తుందని వేలతోకుడిన మందుల చికిత్సను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని అందరు వినియోగించుకోని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ హెూమియో మందులను అందరు సుల్భంగా తీసుకోవచ్చును మిగతా వైద్యవిదానాలతో పోలిస్తె హెూమియోతో సైడ్ ఎఫెక్ట్స్ లేని సురక్షతమైన విదానం ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భవతులకు. ఈ వ్యాధి సోకకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, కాటునుండి రక్షణగా ఫుల్ బట్టలు దరించాలి ఇంట్లోని పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి. వ్యాధినిర్ధారణా పరీక్షలు చెపించుకుని సరైన చికిత్సతీసుకుంటె సరిపోతుందని ఆందోళన చెందనవసరం లేదని డాక్టర్ వి.కరుణాకర్ తెలిపారు.

# డిపోను సందర్శించిన జోనల్ చైర్మన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి శనివారం సందర్శించి అక్కడ ఉండే అవుట్సోర్సింగ్ కార్మికులకు చలి కోటులు, రెయిన్ కోట్‌లు మహిళలకు, పురుషులకు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని వారి జోనల్ పరిధిలోని అన్ని డిపోల కార్మికులకు ఈ విధంగా అందజేస్తున్నారు. సురేష్ రెడ్డి జోనల్ చైర్మన్ అయినప్పటి నుంచి వారి పరిధిలోని అన్ని డిపోలను సందర్శించి ప్రయాణికులకు కావలసిన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడంలో ముందుంటున్నారు. అదేవిధంగా వాటితో పాటు కార్మికుల సమస్యలను కూడా తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారని వక్తలు సురేష్‌రెడ్డిని కొనియాడారు. స్థానికంగా ఉండే కొన్ని సమస్యలను, ప్రయాణికులు, కార్మికులు వారి దృష్టికి తీసుకుని వచ్చినప్పుడు వాటిని మన ఆత్మకూరు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కూడా చర్చించి, వారి దృష్టికి తీసుకుని పోయి ఆర్టీసీ యాజమాన్యంతో కూడా చర్చించి వాటికి పరిష్కారము తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఔట్సోర్సింగ్ కార్మికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి స్వర్ణభారత్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చాకలకొండ పంచాయతీ గోళ్ళవారి పల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్‌తోపాటు భార్యాబిడ్డలు కర్నూలు బస్సు ప్రమాదంలో మరణించిన సంగతి విధితమే బాధిత కుటుంబాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఫోన్ ద్వారా పరామర్శించి సంతాపం తెలిపారు ఆ సందర్భంగా ఆ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి ట్రస్ట్ సభ్యులు గడ్డం ప్రసాద్ ద్వారా స్థానిక తెలుగు దేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి బిజెపి మండల అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి మన్నేటి శ్రీనివాసులరెడ్డి మేకపాటి మాల్యాద్రి నాయుడు ద్వారా గోళ్ళ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆయన తనయ ఎం.దీప్తి వెంకట్‌లు సంఘటన విషయాన్ని తెలుసుకొని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని వెంటనే తమను గ్రామానికి వెళ్లి తమ తరఫున ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని త్వరలోనే గోల్లవారిపల్లె గ్రామానికి స్వయంగా వస్తామని బాధ్యత కుటుంబానికి తెలియజేయాలన్నారన్నారు. వెంకయ్య నాయుడుకు ఉదయగిరి ప్రాంతం పై ఎనలేని మమకారం ఉందని ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తీర్చేందుకు ముందుంటారని వారన్నారు. కార్యక్రమంలో నాయకులు గోళ్ళ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ల గ్రామంలో శనివారం కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటికరణ ప్రతిపాదన విరమించుకోకపోతే వైఎస్సార్సీపీ తరపున పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య భారమవుతుందని, రూ.లక్ష నుండి రూ.1.5 లక్షల ఫీజు చెల్లించే విద్యార్థులు అధిక ఫీజులు చెల్లించాల్సి వస్తుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, రావూరు శ్రీనివాసులరెడ్డి, రావూరు వెంకట రత్నాకర్‌రెడి, రావూరు సుందరంరెడ్డి, పల్లాపు కృష్ణయ్య, ఏసుపోగు బుజ్జయ్య, మంతు చెంచురెడ్డి, చిలుకూరు కొండయ్య, గులం రసూల్, మదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పాటిరెడ్డి పెంచలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని బస్టాండ్ సమీపంలో ఉన్న పుట్ట వద్ద ఉదయాన్నే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాల్లోని పుట్టల వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు.

### వీఎస్‌యూ డిగ్రీ పరీక్షలు ప్రారంభం..

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో మూడవ, ఐదవ సెమిస్టర్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) డిగ్రీ పరీక్షలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో కలిపి మొత్తం 14,808 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 13,832 మంది పరీక్షలకు హాజరయ్యారు. 976మంది గైర్హాజరయ్యారు. నాయుడు పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థిని పరీక్షా నియమావళి ఉల్లంఘన కారణంగా డీబార్ చేసినట్లు పరీక్షల నిర్వాహణాధికారిణి డా. ఆర్. మధుమతి తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా వేమిరెడ్డి కోటారెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మల్లన్నకు సేవ చేసుకునే అవకాశం దక్కడం సంతోషంగా ఉందని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి తెలిపారు. శ్రీశైలంలో శనివారం ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి కోటారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి ఫలితంగానే తనకు శివయ్య సేవ చేసుకునే భాగ్యం దక్కిందన్నారు. దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవలో వున్న తాను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆలయ అభివృద్ధికి పాటుపడతానన్నారు.

### చెన్నైకు సూపర్ లగ్జరీ బస్సు నడపాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి చెన్నైకి సూపర్ లగ్జరీ బస్సు నడపాలని శనివారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చీ ఎస్థాని డీఎం రమేష్ కుమార్‌కు విన్నవించారు. చెన్నైకి ప్రతిరోజు ఉద్యోగ రీత్యా, ఆరోగ్య సమస్యలతో రాకపోకలు సాగిస్తుంటారన్నారు. సూపర్లగ్జరీ బస్సు లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించిన డీఎం ఉన్నతాధికారులతో చర్చించి చెన్నైకి సూపర్ లగ్జరీ బస్సులు నడిపేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

### 27న ఏటీఎస్ సెంటర్లకు వ్యతిరేకంగా

## ఆటో కార్మిక యూనియన్లు ర్యాలీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల 27తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ బస్టాండ్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా సంస్థపై జీవనం సాగిస్తున్న ఆటో కార్మికులను బానిసలుగా చేస్తూ తెచ్చిన రవాణా చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ఏటీఎస్ సెంటర్ల వలన దళారులు (బ్రోకర్) వ్యవస్థ ఏర్పడింది. వీటివలన ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వీటిని వెంటనే రద్దు చేయాలని ఆటో యూనియన్లు డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించాలని సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, మండల కార్యదర్శి మహేష్ పిలుపునిచ్చారు. ఆటో కార్మికులు అందరూ ఈ ర్యాలీలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు కోరారు.

### శిథిల తరగతి గదుల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో శిథిలావస్థకు చేరిన తరగతి గదుల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం మండలంలోని తిరుమలాపురం, ఎస్టీ కాలనీ, దుంపవారిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలో శిథిల భవనాల వద్దకు విద్యార్థులకు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సంబంధిత రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గృహ లబ్ధిదారుల ఎంపికకు సర్వే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో పిఎంఏవై గ్రామీణ పథకం కింద లబ్ధిదారులను గుర్తించి ఇల్లు మంజూరు చేయుటకు 21 మంది అధికారులను సర్వేయర్‌లుగా నియమించడం జరిగింది. వీరిలో 10 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, 8 మంది పంచాయతీ కార్యదర్శులు, 3 వెల్ఫేర్ అసిస్టెంట్‌లు నియమించడం జరిగింది. వీరి మీద పర్యవేక్షణ అధికారులుగా ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈని నియమించారు. పిఎంఏవై గ్రామీణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులు అందరు నమోదు చేసుకోవాలని ప్రతి గ్రామంలోని నాయకులకు లబ్ధిదారులకు తెలియజేశారు. కావున అర్హులైన లబ్ధిదారులు అందరూ మీ సచివాలయ పరిధిలో నమోదు చేసుకోవలసిందిగా హౌసింగ్ ఏఈ శరత్ చంద్ర కోరారు.

# మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పిపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం విజయ వంతంగా శనివారం పూర్తయింది. ఈ సందర్భంగా నిన్న సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్వర్ణా టోల్‌వే జీఎం హరి పాండు రంగస్వామి, నెల్లూరు డీఈఓ రామాంజనేయులు, పీపల్ ట్రీ ఫౌండేషన్ ప్రాజెక్ట్ హెడ్ సురేష్ రెడ్డి, పిపల్ ట్రీ ఫౌండేషన్ సెంటర్ హెడ్ సానే క్రాంతి కుమార్‌రెడ్డి, ప్రధాన అతిథులుగా హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వర్ణా టోల్‌వే, పీపల్ ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.కొత్తగా ప్రారంభమయ్యే మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం మరో వారం రోజుల్లో ప్రారంభం కానుందని శిక్షణ పొందే వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తయ్యాక విద్యార్థుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తారని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన ఆసక్తి ఉన్న అభ్యర్థులు పీపల్ ట్రీ ఫౌండేషన్, బీవీ నగర్ సెంటర్, నెల్లూరు కార్యాలయంలో ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఎస్ఎస్సీ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో సంప్రదించవచ్చు అని తెలిపారు. వివరాల కోసం ఈ 6304280893, 7438500698 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# దళితుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** హైదరాబాదులో నవంబర్ ఒకటో తేదీన జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. శనివారం వింజమూరులో విఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దేశంలో నేటికీ వివక్ష అణిచివేత దాడులకు వ్యతిరేకంగా వెనుక బడిన జాతుల అస్తిత్వాన్ని ఉనికిని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేందుకు ఈ విధంగా దేశ వ్యాప్తంగా దాడులు చేసే వ్యక్తులకు శక్తులకు భయం పుట్టేలా వెనుకబడినవర్గాలలో ఆత్మ స్థైర్యం ధైర్యం నింపేలా ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు కార్యకర్తలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం.తిరుమలేష్, జి.పెంచల రావు, జి.సంతోష్ వెంగళరావు, ప్రసన్న, మదన్, హరీష్, సాత్రేక్, హరికృష్ణ, కొండయ్య, వెంగళరావు మాదిగలు తదితరులు ఉన్నారు.

# కావలి ఎడవల్లిలో నేడు మంత్రి ఆనం పర్యటన

## ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి, సీఐ వేమారెడ్డి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో ఆదివారం ఉదయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల సందర్భంగా వస్తున్నందున ఏపీ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు సంఘం సీఐ వేమారెడ్డిలు జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు గ్రామ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడుతో శనివారం ఏర్పా ట్లపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ.. కావలి ఎడవల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా కోటి 50లక్షల రూపాయలతో నిర్మించ నున్న శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థాన పనులకు భూమి పూజ కార్యక్రమం, 51లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మంచి నీటి పథకానికి శంకుస్థాపన, అలాగే గ్రామంలో 31లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవాలు అలాగే మరికొన్ని సిమెంట్ రోడ్ల శంకుస్థాపనలు మంత్రి ఆనం చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏఎస్పేట మండలంలోని గ్రామాల్లో 76 దేవాలయాలకు ఒక్కొక్క దేవాలయానికి మరమ్మత్తుల నిమిత్తం ఐదు లక్షల రూపాయల చొప్పున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు కావలి ఎడవల్లిలో జరిగే దేవాలయం శంకుస్థాపన తోపాటు మండలంలోని అన్ని దేవాలయాల మరమ్మత్తుల పనుల కోసం లాంఛనంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు దేవాలయాల మరమ్మత్తుల కోసంనిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కావలిఎడవల్లిలో ఆదివారం జరిగే కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల నాయ కులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటనను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పేట ఎస్ఐ ఏ.సైదులు పాల్గొన్నారు.

# వంటకాలువ కూడికతీత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ప్రధాన పంట కాలువ పూడికతీత పనులను పంచాయతీ అధికారులు చేపట్టారు. ప్రస్తుతం ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు కాలువలకు చేరి సక్రమంగా ప్రవహించకపోవడంతో రహదారిపైకి వస్తున్నందున స్థానికులు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎంపీడీఓ కే శ్రీనివాస్‌రెడ్డి పంచాయతీ ఈఓ కె.రామారావులు స్వయంగా పర్యవేక్షిస్తూ కాలువ పూడికతీతను చేయిస్తున్నారు. బైపాస్ రోడ్డు నుండి వచ్చే ఈ ప్రధాన కాలువ మొదటి నుండి దేవతా మహల్ వరకు తీస్తున్నట్లు వారు తెలిపారు. దాంతో వర్షపు నీరు సక్రమంగా ప్రవహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సిబ్బంది ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండు పరిశీలించిన జోనల్ చైర్మన్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** వర్షాలకు బురదమయంగా మారిన పొదలకూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని ఆర్టీసి నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ చుట్టూ గుంతల ఏర్పడి నీళ్లు చేరడంతో ప్రయాణికులు, బస్టాండు దుకాణాల సముదాయం వారు బస్టాండ్ లోకి రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలిపారు. గుంతలు పూడ్చేందుకు, గ్రావెల్ తోలేలా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు రాచపూటి ధనింజయరావు, చొప్ప వెంకటేశ్వర్లు, చింత గింజల సుబ్రహ్మణ్యం, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో నాగుల చవితి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శివాలయం, గంగమ్మ ఆలయాల్లోని నాగ శిలలు, విఘ్నేశ్వర కాలనీ, నిమ్మకాయల యార్డ్, నరసారెడ్డి కాలనీ, వీవర్స్ కాలనీ, రమణారెడ్డి కాలనీల పుట్టల వద్దకు భక్తులు పోటెత్తారు. నాగుల విగ్రహాలకు ఆవుపాలతో అభిషేకాలు చేశారు. నాగుల చవితి వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక చెట్టును, పుట్టను, రాయిని, నదులను, పశు పక్ష్యాదుల సహా సమస్త ప్రాణికోటిని దైవస్వరూపంగా భావించి పూజిస్తారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా, నాగదేవతగా పూజించడం ఆనవాయితీ అని పురోహితులు చెబుతున్నారు.

## నేడు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో

# అన్నదానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఆదివారం మధ్యాహ్నం కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కావున మండలంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

# ఓటు హక్కును వినియోగించుకునేలా వసతులు : కలెక్టర్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఓటర్లు సజావుగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుకులంగా పోలింగ్ బూత్‌లలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు. శనివారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫారం 6లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ బూత్‌ల మార్పు గురించి అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీలు ముందస్తుగా తెలపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ విజయ్ కుమార్, టిడిపి రసూల్, వైఎస్ఆర్‌సిపి వెంకట శేషయ్య, బీఎస్పీ శ్రీరామ్, బిజెపి శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో శనివారం నాగుల చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే మహిళలు తలారా స్నానం చేసి పుట్ల దగ్గరికి వెళ్లి పుట్ట చుట్టూ జలాభిషేకం చేసి వచ్చారు. ఇంట్లో తయారుచేసిన నాగుల చవితి నైవేద్యాన్ని అనగా చలిపిండి సజ్జలు తీసుకుని పుట్ట దగ్గరకు వెళ్ళేది నాగవరపు అమ్మకు సమర్పించే మొక్కులు తీర్చుకున్నారు. పుట్ట దగ్గరకు వెళ్లి పుట్ట చుట్టూ దారాలను చుట్టే తమ కోర్కెలను తీర్చు తల్లి అంటూ ముక్కుకున్నారు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు నాగుల చవితి రోజున భక్తుల కోర్కెలను తీరుస్తూ కష్టాలను తొలగిస్తూ ఉంటారని భక్తులు విశ్వసిస్తారు. అలాగే స్వామివారి కరుణాకటాక్షములు లభించాలని భక్తులు కోరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు కాయ కర్పూరం చెల్లించి తల్లి మా కష్టాలను తొలగించు



అని అమ్మవారిని మనసారా ప్రార్థించారు.

మొంథా తుఫాను ప్రభావం

# ఐదు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు

- మొంథా తుఫానును తేలికగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి
- నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలో తప్పనిసరిగా ఉండాలి
- ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- ప్రజలెవ్వరూ కుంటలు, కొలనులు, చెరువులు, నదులు వద్ద ఈత కొట్టేందుకు, చేపలు పట్టేందుకు వెళ్ళరాదు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 'మొంథా' తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 'మొంథా' తుఫానును తేలికగా తీసుకోరాదని, ఈనెల 27, 28, 29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా ఉంటూ తుఫాను సందర్భంగా ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యు, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర అనుబంధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కాలువలలో చెత్తచెదారం అడ్డుపడి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీఎస్‌డీసీఎల్ కు సంబంధించి విద్యుత్ స్థంబాలు, తదితర పరికరాలను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఆ శాఖకు సంబంధించిన సిబ్బంది అందరు వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని నియమించుకొని ఎప్పటికప్పుడు మేజర్ ప్రాజెక్ట్స్, మైనర్ ప్రాజెక్ట్స్, కెనాల్స్‌ను తరచుగా నీటి మట్టాలను పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈకి



సూచించారు. జిల్లాలో వర్షాల కారణంగా నీట మునిగే పంటలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల సందర్భంగా పిడుగుపాటుకు గురి కాకుండా ఉండేందుకు పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలును మేతకు తీసుకెళ్ళకుండా రైతులను, ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు తీరప్రాంతాల్లోని మత్స్యకారులు తుఫాను సమయంలో వేటకు వెళ్ళకుండా, ప్రమాదాలకు గురిఅవ్వకుండా మత్స్యకారులకు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ప్రమాద ఘటనలు సకాలంలో తెలియజేసేందుకు సిగ్నల్ అంతరాయం కలగకుండా సెల్ టవర్ల వద్ద జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా డిపిఓ, డీఎల్‌డీఓలను ఆదేశించారు. వర్షాల కారణంగా వైద్యాధికారులు వారు వారు పనిచేస్తున్న కేంద్రాలలో తప్పనిసరిగా ఉండాలని, కేంద్రాలలో సరిపడా మందులను ముందుగా సిద్ధం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పోలీసు రెవెన్యు సిబ్బంది సమన్వయం చేసుకొని నదీ పరివాహక ప్రాంతాల వద్ద ప్రజలు, యువకులు, పిల్లలు వెళ్ళకుండా అప్రమత్తం చేస్తూ గ్రామాలలో టాం..టాం.. వేయించాలన్నారు. ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులను కూడా ముందస్తుగానే సమకూర్చుకొని ఉంచుకోవాలన్నారు.

## శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి లక్ష దీపోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు చెరువు గణేష్ ఘాట్ వద్ద వెలసియున్న శ్రీ స్వర్ణ లింగేశ్వరస్వామి ఆలయం వద్ద కార్తీక సోమవారం పురస్కరించుకుని శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 27వ తేదీన లక్ష దీపోత్సవం కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా ముగ్గులు కార్యక్రమం, అలంకరణ, లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించాలనుకునే వారు ఈ 9494495512, 9959694079 నంబర్లను సంప్రదించాలని కోరారు. లక్ష దీపోత్సవంలో సింహపురి హిందూ భక్తులందరూ పాల్గొనాలని దేవస్థానం వారు కోరారు.

## ఆధార్ అప్డేట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**వింజమూరు, మేజర్ న్యూస్ :** యుఐడిఎఐ నిబంధనల ప్రకారం ప్రతి వ్యక్తి 5 నుండి 7 సంవత్సరాల లోపు, 15 నుంచి 17 సంవత్సరాల లోపు రెండుసార్లు తప్పనిసరిగా తమ యొక్క ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి 17 సంవత్సరాల లోపు ఆధార్ అప్డేట్ చేయని వింజమూరు మండలంకు చెందిన 1400మంది పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉన్నారన్నారు. వారికి ఉచితంగా ఆధార్ అప్డేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఆదేశాలను జారీ చేసిందనీ తెలిపారు. ఇందు కోసం శనివారం శ్రీ వివేకానంద పాఠశాల నందు ఉచితంగా ఆధార్ అప్డేట్ క్యాంపులను ఏర్పాటు చేశారు. కావున విద్యార్థినీ విద్యార్థులు తమ ఆధార్ అప్డేట్‌ను తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.రామారావు, కాటేపల్లి గుండె మడకల సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్‌లు మాధవి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కరపత్రంలో బీజేపీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తొలగించారు

▸ బీజేపీ నేత మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయం కార్తీక మాస ఉత్సవ కరపత్రంలో యాదృచ్ఛికమ! ఉద్దేశపూర్వకమ! దేవదాయ శాఖ వివరణ ఇవ్వాలని బీజేపీ నేత మిడతలుదేవదాయ శాఖ వివరణ ఇవ్వాలని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో కోరారు. కూటమి పార్టీలతో కూడుకున్న కమిటీలు కార్తీక మాసం పర్వదిన ఉత్సవాల పేరుతో విడుదల చేసిన కరపత్రంలో ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సిరిగిరి సత్యనారాయణ పేరు ముద్రించకపోవడాన్ని ఖండిస్తున్నాము. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వంగా రాష్ట్రంలో ఏర్పడి ఉంది. కొన్ని ప్రాంతాలకిపరిమితమా! నెల్లూరులో బీజేపీని కూటమిలో భాగస్వామిగా పరిగణిస్తున్నారా అన్న చర్చ నెల్లూరు ప్రజలలో జరుగుతుంది. జిల్లా మంత్రులు ఇద్దరు ఈ సమస్యలపై దృష్టి సారించాలని రమేష్ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## భక్తిపార్వశంగా సాగిన నాగుల చవితి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శనివారం నాగుల చవితి పండుగ సందర్భంగా పుట్టల వద్ద మహిళ భక్తుల కోలాహలం నెలకొంది. పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం సమీపంలో ఉన్న పుట్ట,



చెరువు కట్ట వద్ద ఉన్న నాగదేవత విగ్రహం, నాగేంద్ర పురం వద్ద ఉన్న నాగ శిలల వద్ద భక్తులు భారీగా పూజా కార్యక్రమం నిర్వహించారు. కొలగాని సత్రం ఏరియాలో నాగార్పమ్మ శిల వద్ద మహిళలు అధికంగా పాల్గొని పూజలు చేశారు. నాగదేవత శిలలకు పూజ నిర్వహించి అక్కడే ఉన్న పుట్టలలో పాలు పోసి పుట్టకు రక్షాదారన్ని చుట్టి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వారి కోరికలు కోరుకున్నారు. అక్కడికి వచ్చిన భక్తులకు పూజ అనంతరం తీర్థప్రసాదాలను అందించారు.

## హౌసింగ్‌పై సమీక్ష సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలోని శనివారం గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హౌసింగ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ్ అనే పథకం కింద పక్కాగృహాలు మంజూరు చేసుకునేదానికి కేంద్రం ప్రభుత్వం అవాస్‌ప్లస్ సర్వే అనే యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఆ యాప్‌లో 404 ఎర్రర్ వస్తున్నా



సందర్భంగా ఆ యాప్‌ను పరిశీలించారు. మండలంలోని మొత్తం 1809 గృహలకు దరఖాస్తులు వచ్చి ఉన్నాయని వాటి పూర్తి సమగ్ర సర్వే కోసం సచివాలయ సిబ్బంది వచ్చి సర్వే నిర్వహిస్తారన్నారు, తహసీల్దార్ కార్యాలయం నందు పొజిషన్ పత్రాలు తీసుకోవాలన్నారు. ఈ సర్వే నవంబర్ 5వ తేది వరకు మాత్రమే ఉంటుందని దరఖాస్తు దారులు అప్రమత్తంగా ఉండి వాటిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ యండీ.షబ్బీర్ ఎంపీడీఓ సాయిప్రసాద్, ఇన్చార్జి భాస్కర్ రావు, హౌసింగ్ సిబ్బంది, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రమేష్ పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పించిన ఎక్సైజ్ ఎస్ఐ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరు మద్యం దుకాణాలను ఎక్సైజ్ ఎస్ఐ మహేష్



తన సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ముఖ్యంగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. క్యూఆర్ కోడ్ గురించి దుకాణం యజమానులకు, దుకాణంలో పనిచేసే సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. బెల్ట్ షాపులకు మద్యం ఇవ్వకుండా స్టాక్ యొక్క వివరాలను తనిఖీ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా ఈ తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది సిహెచ్ మస్తానయ్య, ఎం.రవి, పి.నారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు

**నగరి, మేజర్‌న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నగరి పట్టణంలో



ఉదయం నగరి పిసిఎన్ ప్రభుత్వ పాఠశాలలో మండల ఎంఈఓ శ్రీదేవి, అదనపు ఎంఈఓ నమశ్శివాయం, నగరి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైంగిక వేధింపుల నుండి మహిళలు, చిన్న పిల్లలకు రక్షణ అనే అంశంపైన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సురేష్ మరియు పురుషోత్తం, సిఆర్‌పి, సిఆర్‌ఎంటిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికైన వారిని జిల్లాస్థాయిలో పోటీలకు తీసుకొని వెళ్ళడం జరుగుతుంది. అదే విధముగా నగరి సబ్ డివిజన్ పరిధిలో నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుంది.

## కేశవ చౌదరికి జాతీయస్థాయి నిస్నాడు ఐకాన్ అవార్డు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** 2025 సంవత్సరానికిగాను స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నేషనల్



ఇండిపెండెంట్ స్కూల్స్ (నిసా) అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించే ఎడుఐకాన్ 2025 అవార్డును పెనుమూరుకు చెందిన శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ హైస్కూల్ అధినేత ఏ.కేశవ చౌదరి అందుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఎడుఐకాన్ 2025 అవార్డు క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ ఎంపీ మతుకు మిల్లి భరత్, నిషా అధ్యక్షులు కుల భూషణ్ శర్మ, అపస్మా చీఫ్ కృష్ణారెడ్డి, అపస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్ చేతుల మీదుగా కేశవ చౌదరి ఈ అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల ద్వారా మూడు దశాబ్దాలకు పైగా ఎంతోమంది విద్యార్థులకు సేవలు అందించామన్నారు. తన సేవలు గుర్తించి నేడు అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేశవ చౌదరికి అవార్డు రావడం పట్ల అపస్మా నేతలు, పలు పాఠశాలల నిర్వహకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్నేహితులు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్ల రామునాయుడు, మల్ల శ్రీవాణి పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ బాధ్యతలు తీసుకున్న ప్రకాష్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నూతన తహసీల్దారుగా శనివారం ప్రకాష్ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కడ ఆఫీసులో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తూ శాంతిపురంకు బదిలీ చేశారు. గతంలో శాంతిపురంలో పనిచేస్తున్న తహసీల్దార్ శివయ్యను కుప్పం కడ ఆఫీస్‌కు బదిలీ చేశారు. తహసీల్దార్ ప్రకాష్‌కు శనివారం రెవెన్యూ ఆఫీసులో మండల నాయకులు సన్మానించారు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రెస్కో డైరెక్టర్ అనసూయ, చలపతి తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ ఎంపిటీసీ శ్రీరాములు ఉయ్యాల జయరాం రెడ్డి మాజీ యూత్ అధ్యక్షులు కేశవులు చిన్నారి దొడ్డి పార్టీ అధ్యక్షులు జయరాం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చింది. పార్టీ అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం పోస్టరును ఆవిష్కరించారు. శనివారం చిట్టమూరులోని మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసి నాయకులు బద్దిగ వెంకటరమణయ్య నివాసంలో నిర్వహించిన పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళి ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించనున్న భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షులు వాకాటి అశ్విన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవారెడ్డి సుధాకర్ రెడ్డి,వంకా చెంచయ్య దీనబంధు,ఆశా శ్రీనివాసులు, రామాపురం మల్లి, పామల మణి, బి.శ్రీనివాసులు, ఆశ మధు, తేరువాయి మణి,యువ నాయకులు బద్దిగ భాను ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విక్టోరిష్ వాహనం ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో ఉన్న మారుతి సుజుకి విష్ణు కార్స్ షోరూంలో కొత్తగ



విక్టోరిష్ వెహికల్‌ని నగరి ఎంవీఐ వాసుదేవరెడ్డి ప్రారంభించారు. ఇండియా బ్యాంకు మేనేజర్ శివ కుమార్, షోరూం అసిస్టెంట్ సేల్స్‌మేనేజర్ హంనాథ్, సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ మహేష్, షోరూం సేల్స్ అండ్ సర్వీస్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0పై అవగాహన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో జీఎస్టీ 2.0పై అవగాహన నిర్వహించారు. శనివారం పట్టణంలోని 11వ క్లస్టర్ పరిధిలో ఇంచార్జి కన్నన్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి నబి, డీకేపల్లి మణి, యూనిట్ కోఇన్చార్జి వేలు, పార్టీ అధ్యక్షులు అల్లాబకాష్, హరి, బూత్ ఇన్చార్జీలు గనివుల్లా, ఎన్‌కే మణి, షాదీమహల్ డైరెక్టర్



షహనాజ్, ఎస్టీసెల్ అధ్యక్షులు నాగభూషణం, బూత్ కోఇన్చార్జి అంజద్, డీకేపల్లి మాజీ ఉప సర్పంచ్ సోమశేఖర్, సమీర్,ఫారుక్, చిట్టిబాబు, యల్లప్ప, ఆర్ముగం, మదన్, రఘు, గోవిందా, ధర్మ, అశోక్, సత్యరాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర దూదేకుల నూర్ బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా నూరేషా

**రొంపిచెర్ల–మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రదూదేకుల, నూర్ బాషా సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్య



క్షుడుగా రొంపిచెర్ల మండ లానికి చెందిన గుమ్మిడూరు నూరేషాను నియ మిస్తూ రాష్ట్ర అధ్య క్షులు ఎస్‌ఎస్. బాజీ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతపురంలో జరిగిన రాష్ట్ర దూదేకుల నూర్‌బాషా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు గుమ్మిడూరు నూరేషా మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఓరియెంటేషన్ ప్రొగ్రాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025 విద్యా సంవత్సరంలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమల నారాయణమ్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ కళాశాలలో సీటుపొందడం అదృష్టమని, పూర్వజన్మ సుకృతమన్నారు. విద్యార్థులకు అకడమిక్ విద్యతో పాటు హాస్టల్స్, లైబ్రరీ, ప్రొడక్టివిటీ కౌన్సిల్, ప్లేస్మెంట్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ సెల్, రెడ్ క్రాస్, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్సీసీ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులను సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే విధంగా తయారు చేయడంలో అధ్యాపకుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి, టీటీడీ విద్యాశాఖ సూపరింటెండెంట్ శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు స్వార్థం కోసమే మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ

### వైఎస్సార్సీపీ ఎస్ఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** పేదలకు ఉన్నత చదువులు, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన హయాంలో రాష్ట్రానికి తీసికొచ్చిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమని వైఎస్సార్సీపీ ఎస్ఈసీ సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వాకాడులో ఆయనతో పాటు వైసీపీ మండల కన్వీనర్ ఏనుగు



సుధాకర్నాయుడు మండల నాయకులతో కలసి ఈనెల 28న వైఎస్సార్సీపీ తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వెతిరేక ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు. భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే సారి 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. వైఎస్సార్సీపీ హాయాంలోనే రాష్టంలో 7 మెడికల్ కళాశాలల భవన నిర్మాణాలు పూర్తియ్యాయన్నారు. కొన్ని కళాశాలలపై గుత్తాధిపత్యం కోసం తన బినామీలకు కట్టబెట్టేందుకు చంద్రబాబు కుట్రచేస్తున్నారని ఆయన విమర్శించారు. గూడూరు నియోజకవర్గం సమన్వయకర్త మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఉద్యమం కార్యక్రమంలో నాయకుడు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకాటి జనార్ధన్ రెడ్డి, నల్లారెడ్డి మధు రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, వాకాటి రవి, నెల్లూరు పెంచలరెడ్డి, సురేంద్రరెడ్డి, గూడూరు సుధాకర్రెడ్డి, బాలకృష్ణయ్య, బందిలి వెంకటయ్య, రియాజ్, కృష్ణయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

## సంతపేట సీఐ వైవి సోమయ్య



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను శుక్రవారం అరెస్టు చేసినట్లు సంతపేట పోలీస్ స్టేషన్ సీఐ వైవి సోమయ్య శనివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ పద్ధతిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒరిస్సా రాష్ట్రంలో గంజాయిని కేజీ 5000 లెక్కన కొనుగోలు చేసి నెల్లూరులో కేజీ 20వేల రూపాయల లెక్కన అమ్ముకోవచ్చు అనే దురాలోచనతో షేక్ మాభాష (38) కామాక్షి నగర్ సంతపేట, భైరిపోగు శ్రీను (22) చాణిక్య పూరి అను ముద్దాయిలు శుక్రవారం సాయంత్రం అమ్ముకొనుటకు వెళ్తుండగా నెల్లూరు పడమర రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా ముద్దాయిలను తనిఖీ చేయగా వారి వద్ద 1,20,000 విలువచేసే 6 కిలోల గంజాయి ఉన్నట్లు కనుగొని వారిని అరెస్ట్ చేసి వారి నుండి 6కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం శనివారం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలియజేశారు. అదేవిధంగా తమ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయిని అమ్మిన, కొనిన, అక్రమంగా గంజాయి కలిగి ఉన్న అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని సంతపేట సీఐ వైవి సోమయ్య హెచ్చరించారు. ముద్దాయిలను చాకచకంగా పట్టుకొని అరెస్టు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్న సంతపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవి సోమయ్య, ఎస్ఐ జి.బాలకృష్ణ, ఏఎస్ఐ జి.శ్రీహరి, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, ప్రసాద్, కానిస్టేబుల్స్ అల్లాబక్షు, సురేంద్రబాబు, గోపి, కెవి సుదర్శన్ గౌడ్ లను టౌన్ ఇన్‌చార్జ్, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు అభినందించారు.

### బస్సు ప్రమాదంలో మృతి చెందిన గోళ్ల రమేష్ కుటుంబాన్ని

# పరామర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం గోళ్ల వారిపల్లె గ్రామానికి చెందిన ఒకే కుటుంబం లోని నలుగురు మృతి చెందిన సంఘటన, తెలుసుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదంలో మృతి చెందిన గోళ్ళ రమేష్, తండ్రి గోళ్ళ మాలకొండయ్యతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్ ద్వారా మాట్లాడి ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

**ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోన్ ద్వారా స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

బాధితుడు మాలకొండయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రమాద విషయం తెలుసుకున్నప్పటి నుండి మా గ్రామంలోనే మా ఇంటి వద్ద ఉండి, ధైర్యం చెబుతూ, ఆందోళన చెందుతూ బాధపడుతున్నాడని కష్ట సమయంలో ఎమ్మెల్యే అండ మరువలేనిదని వెంకయ్య నాయుడుకి తెలియజేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని అడిగి ప్రమాద విషయాలను, ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ చర్యల గురించి తెలుసుకున్నారు. మానవ ప్రాణాలు విలువైనవనిఇలాంటి దుర్ఘటనలో మనందరికీ బాధ కలిగిస్తాయని ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దేవుడు వారికి ధైర్యం శాంతి కల్పించాలని ప్రార్థించారు.

# యూరియా పంపిణీ పై సమీక్ష సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అగ్రికల్చర్ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు యూరియా పంపిణీ పై టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ, ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిరైతుకు యూరియాను అందచేస్తున్నారన్నారు. అగ్రికల్చర్ అధికారుల అంచనా మేరకు ఈ సీజన్ పంటకుగాను నెల్లూరు రూరల్ నియోజకవర్గం రైతులకు 2670 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా, ఇప్పటికే 490 మెట్రిక్ టన్నుల యూరియా పీఏసీఎస్ సొసైటీలలో రైతు భరోసా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంది. కావున రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకూ ఎకరాకు 3 బస్తాల యూరియా అందిస్తాం, రైతులు అందరూ కూడా వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను మేరకు పంటకు కావలసినంత యూరియాను పరిమితంగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాపూర్ శేఖర్, పిఏసిఎస్ సొసైటీల చైర్మన్లు పముజుల ప్రదీప్, చింతా ప్రభాకర్‌రెడ్డి, గంగి జయరామిరెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, బైనబోయిన సుధాకర్ యాదవ్, అజయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సాయి లక్ష్మణ్, కాకుపల్లి శివకుమార్, సురేష్, భీమతాటి సుధాకర్, గునుకుల విజయలక్ష్మి, శైలజ, ప్రసూన, ఏడీఏ శ్రీదేవి, ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాసులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమోహన్, పీఏసీఎస్ సొసైటీ సీఈఓ లు, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువ నిర్మించండి సారూ..



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దిలావర్భయివీధిలో కొన్ని నివాసాలకు మురుగు కాలువ లేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి కాలువ నిర్మించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు శనివారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 50 కుటుంబాల వారు పైపులైన్లు ఏర్పాటు చేసుకుని మురుగు నీటిని తరలిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా గత కొన్ని రోజులుగా మ్యాన్ హోల్లు స్తంభించి మురుగు నీరు ముందుకు సాగక ఇబ్బందులు పడుతున్నామన్నారు. దోమలు తీవ్రంగా ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువ నిర్మించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# మాలదారుల స్వాములకు అన్నదానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ ప్రసన్నరెడ్డి నగర్ నందు వేంచేసియున్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు హరిహరులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాస అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని చల్ల వెంకటరత్నం నాయుడు వారి ధర్మపత్ని కోటేశ్వరమ్మ కుమారులు తిరుపతి నాయుడు శ్రీనివాసులు నాయుడుసాయి రత్న కన్స్ట్రక్షన్స్ అండ్ బ్రిక్స్ వారు (ఉప్పులూరు గ్రామస్తులు) ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్తీకమాసంలో అన్నదానం చేస్తే సకల ఫలాలు సిద్ధిస్తాయని దేవస్థాన చైర్మన్ కరకల మాలకొండ రెడ్డి తెలియజేశారు.

### సర్దార్@ 150 యూనిటీ మార్చ్

# బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎంపీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉక్కు మనిషి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సర్దార్ 150 యూనిటీ మార్చ్ బ్రోచర్‌ను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన కేంద్ర క్రీడా యువజన విభాగం ఆదేశాలతో శనివారం విపిఆర్ నివాసంలో నెల్లూరు యువజన అధికారి మహేంద్రతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంవత్సరం జాతీయ సమైక్యతా నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి అని, ఆయన అసాధారణ కృషి, వారసత్వాన్ని గౌరవిస్తూ, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ ద్వారా 'సర్దార్ @ 150' పేరుతో దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులోని విఆర్‌సీ మైదానం నుంచి వేదాయపాలెం వల్లభబాయ్ విగ్రహం వరకు పాదయాత్ర ఉంటుందని అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొని వల్లభబాయ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో విక్రమసింహపురి ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.